# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 211

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | ఆదివారం 26 జనవరి 2025 | పేజీలు 8


## మేయర్ అవినీతిపై విచారణ

### ఏసీబీకి కార్పొరేటర్ ఫిర్యాదు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్మార్ట్ సిటీ పథకం కింద మంజూరైన నిధుల వినియోగంలో అవినీతి జరిగిందని, దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని 49వ డివిజన్ కార్పొరేటర్ కమల్ జిత్ కౌర్ సోహన్ సింగ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ లో ఏసీబీ డైరెక్టర్ జనరల్, మున్సిపల్ ఇంజనీర్ ఇన్ చీఫ్ ను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మున్సిపల్ పరిధిలో ఖర్చు చేయాల్సిన స్మార్ట్ సిటీ నిధులను బొమ్మకల్ గ్రామ పరిధిలో వెచ్చించారని.. ఇది నిబంధనలకు విరుద్ధమన్నారు. స్మార్ట్ సిటీ లో జరిగిన అవినీతిలో మేయర్ పాత్ర ఉందని ఆమె ఆరోపించారు. మేయర్ సునీల్ రావు ఆస్తులపై కూడా విచారణ జరిపించాలని ఆమె కోరారు. చైతన్య యూత్ క్లబ్ ఏ నిధులతో నిర్మించారు.. ఎవరి పేరిట ఆ స్థలం ఉందో విచారణ జరిపించాలని కోరారు. ఆర్ అండ్ బీ అతిథిగృహం నిర్మాణంలోనూ భారీ అవినీతి జరిగిందని.. దీనిపై కూడా విచారణ జరిపించాలని కోరారు. మొదట ఉన్న అంచనాలు తారుమారు చేసి అక్రమాలకు పాల్పడ్డారని ఆమె కోరారు. నగరంలో జరిగిన అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు.



# బీజేపీని గెలిపిస్తే ఉచితంగా నీళ్లు

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

త్వరలో జరగనున్న ఎన్నికల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో బీజేపీని గెలిపిస్తే నగరవాసులందరికీ ఉచితంగా తాగునీటినందిస్తానని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చే బాధ్యత తనదేనని హామి ఇచ్చారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగురాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ మేయర్ సునీల్ రావు, ఇద్దరు కార్పొరేటర్లు స్వప్న, శ్రీదేవి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంజయ్ కుమార్ మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. బీజేపీలో చేరుతామని చాలా మంది వస్తున్నారని.. అయితే భూకబ్జాలకు పాల్పడే వారిని బీజేపీలో చేర్చుకోబోమని ఆయన తేల్చిచెప్పారు. కరీంనగర్ అభివృద్ధికి నిధులు తెచ్చిందెవరో నిన్నటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి రాకతో ప్రజలకు స్పష్టమైందని... బీజేపీ ద్వారానే అభివృద్ధి జరిగిందని గుర్తించినందున ఇకపై ఎప్పుడు ఎన్నికలు జరిగినా కరీంనగర్ కార్పొరేషన్ బీజేపీదేనని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు.

- కేంద్రం నుంచి నిధులు తెచ్చే బాధ్యత నాదే..
- భూకబ్జాదారులను చేర్చుకోం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- బీజేపీలో చేరిన మేయర్, ఇద్దరు కార్పొరేటర్లు



2



## అవినీతికి బ్రాండ్ గంగుల



- ప్రతీ సెటిల్‌మెంట్‌లోనూ జోక్యమే
- ప్రతీ టెండర్‌లోనూ కమీషన్
- బాధను దిగమింగి ఐదేళ్ళు పని చేశా
- కరీంనగర్ మేయర్ సునీల్ రావు ధ్వజం

3

కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ అని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ వై. సునీల్ రావు ధ్వజమెత్తారు. గత పదేళ్ళలో నగరంలో జరిగిన ప్రతీ సెటిల్ మెంట్ లోనూ గంగుల కమలాకర్ జోక్యమే ఉందని.. అభివృద్ధి కొరకు చేపట్టిన ప్రతీ టెండర్ లోనూ కమీషన్లు వసూలు చేశారంటూ మండిపడ్డారు. శుక్రవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గంగుల కమలార్ పై సంచలన ఆరోపణలు చేశారు.

- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

## అవినీతిపరుడు సునీల్ రావు

- మేయర్‌గా కోట్లాది సంపాదన
- త్వరలోనే అవినీతి వివరాలు బయటపెడతా
- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ మేయర్ సునీల్ రావు అత్యంత అవినీతిపరుడు అని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ధ్వజమెత్తారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో కోట్లాది రూపాయలు సంపాదించుకున్నారని అన్నారు. మేయర్ పార్టీ మారుతూ పలు ఆరోపణలు చేసిన నేపథ్యంలో కమలాకర్ మీడియాతో మాట్లాడారు. మేయర్ అవినీతికి సంబంధించి తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని .. త్వరలో వాటిని బయటపెడతానని కమలాకర్ అన్నారు.

- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్



2

# బీజేపీని గెలిపిస్తే ఉచితంగా తాగునీళ్లు

- కేంద్రం నుంచి నిధులు తెచ్చే బాధ్యత నాదే..
- భూకబ్జాదారులను చేర్చుకోం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- బీజేపీలో చేరిన మేయర్, ఇద్దరు కార్పొరేటర్లు

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

త్వరలో జరగనున్న ఎన్నికల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో బీజేపీని గెలిపిస్తే నగరవాసులందరికీ ఉచితంగా తాగునీటినందిస్తానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చే బాధ్యత తనదేనని హామి ఇచ్చారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై కాషా యు జెండా ఎగురాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ మేయర్ సునీల్ రావు, ఇద్దరు కార్పొరేటర్లు స్వప్న, శ్రీదేవి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో సంజయ్ కుమార్ మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. బీజేపీలో చేరుతామని చాలా మంది వస్తున్నారని.. అయి తే భూకబ్జాలకు పాల్పడే వారిని బీజేపీలో చేర్చుకోబోమని ఆయన తేల్చిచెప్పారు. కరీంనగర్ అభివృద్ధికి నిధులు తెచ్చిందెవరో నిన్నటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి రాకతో ప్రజలకు స్పష్టమైందని... బీజేపీ ద్వారానే అభివృద్ధి జరిగిందని గుర్తించినందున ఇకపై ఎప్పుడు ఎన్నికలు జరిగినా కరీంనగర్ కార్పొరేషన్ బీజేపీదేనని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు.





### నిధులు కేంద్రానివి... సోకులు బీఆర్ఎస్ వా..

కరీంనగర్ అభివృద్ధి కోసం కేంద్రం నుండి నిధులు తీసుకువస్తే గడచిన ఐదేళ్ళలో ఏనాడూ బీఆర్ఎస్ తనను ఆహ్వానించలేదని బండి సంజయ్ కుమార్ విమర్శించారు. స్మార్ట్ సిటీ పైసలు పెండింగ్ లో పెడితే తాను కొట్లాడి తీసుకువచ్చానని...తనను పిలవకుండా బీఆర్ఎస్ నేతలు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించుకున్నారని ఆయన మండిపడ్డారు. స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లించారని తెలిసి కొట్లాడితేనే ఆ నిధులను కేసీఆర్ మంజూరు చేశారని గుర్తు చేశారు. ఇంత కష్టపడ్డా...తనను ఏనాడూ ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవకుండా ఇబ్బంది పెట్టారన్నారు. మోదీ ప్రభుత్వం అందించిన నిధులవల్లే కరీంనగర్‌లో అభివృద్ధి జరిగిందని ప్రజలకు గురువారంతో తేలిపోయిందన్నారు.



### బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు రెండే...

బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయాయని బండి సంజయ్ విమర్శించారు. బీఆర్ఎస్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ నడుస్తోందని.. కేసీఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి నడుస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి గురువు కేసీఆరేనని.. అందుకే ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, డ్రగ్స్, ఫాంహౌజ్ సహా స్కాంలన్నీ మరుగునపడ్డాయని మండిపడ్డారు. ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్ రేపే అరెస్ట్ అంటూ.. నెల రోజులు ఊదరగొట్టి ఏం సాధించారని నిలదీశారు. కేటీఆర్ అరెస్ట్‌కు అన్ని ఆధారాలు న్నాయని సీఎం చెప్పిన కూడా ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ ఢిల్లీలో కప్పం కట్టగానే ఈఫార్ములా కేసును అటకెక్కించారని ఆరోపించారు. గ్రీన్ కో వంటి సంస్థలను భయపెట్టడం వల్ల ఏం లాభమని.. గ్రీన్ కో సంస్థ నుండి కాంగ్రెస్ పార్టీకి చందాలరూపంలో పైసలు ముట్టాయన్నారు.

### దావోస్ పెట్టుబడులు బోగస్..

2014 నుండి ఇప్పటి వరకు దావోస్ పర్యటనల్లో ఎన్ని పెట్టుబడులకు ఎంఓయూలు జరిగాయని చెప్పాలని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. దావోస్ వేదికగా లక్షల కోట్ల రూపాయల పెట్టుబడు లపై ఎంఓయూలు జరిగాయంటూ జరుగుతున్న ప్రచారమంతా హంబక్ అని కొట్టిపారేశారు. గత పదేళ్లలో 5 లక్షల కోట్ల రూపాయలకుపైగా పెట్టబ డులు రాబోతున్నాయని అవగాహన ఒప్పందాలు చేసుకున్నారని, ఆచరణలో మాత్రం పదో వంతు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. ఎంత మందికి ఉద్యోగాలిస్తామన్నారు.. ఆచరణలో ఎన్ని పెట్టుబడులు వచ్చాయి. ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయో శ్వేత పత్రం విడుదల చేసే దమ్ము కాంగ్రెస్ కు ఉందా అంటూ సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్ స్కాంలపై దారి మళ్లించేందుకు దావోస్ పెట్టుబడుల జాతర పేరుతో ప్రచారం చేసుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. ఫీజు రీయంబర్స్ మెంట్ అందక లక్షల మంది విద్యార్థులు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో పేదలకు వైద్యం అందక చస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. పెండింగ్ బిల్లులు రాక మాజీ సర్పంచులు ఆత్మహత్య చేసుకుంటున్నా స్పందించడం లేదన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయంటే కేంద్రం నిధులే కారణమని.... కేంద్రం నిధులిస్తే... దొబ్బిపోతున్న పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్ అని ఆయన మండిపడ్డారు.

### ఇందిరమ్మ పేరెలా పెడతారు...?

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరుతో కేంద్రం మంజూరు చేసే ఇండ్లకు ఇందిరమ్మ పేరు పెడతానంటే ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసే ప్రసక్తే లేదని బండి సంజయ్ కుమార్ తేల్చిచెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంటే రేషన్ బియ్యంపై ప్రధాని ఫోటో ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. ఇకపై కొత్త రేషన్ కార్డులపై సీఎంతోపాటు ప్రధానమంత్రి కూడా పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉచిత బియ్యం ఎందుకు సరఫరా చేయాలని ప్రశ్నించారు. అవసరమైతే కేంద్రమే నేరుగా పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసే విషయాన్ని ఆలోచిస్తామని స్పష్టం చేశారు.

# అత్యంత అవినీతిపరుడు సునీల్ రావు



- మేయర్‌గా కోట్లాది సంపాదన
- త్వరలోనే అవినీతి వివరాలు బయటపెడతా
- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

కరీంనగర్ మేయర్ సునీల్ రావు అత్యంత అవినీతిపరుడు అని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ధ్వజమెత్తారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో కోట్లాది రూపాయలు సంపాదించుకున్నారని అన్నారు. మేయర్ పార్టీ మారుతూ పలు ఆరోపణలు చేసిన నేపథ్యంలో కమలాకర్ మీడియాతో మాట్లాడారు. మేయర్ అవినీతికి సంబంధించి తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని .. త్వరలో వాటిని బయటపెడతానని కమలాకర్ అన్నారు. ఐదేళ్ళు నగరపాలక సంస్థను దోపిడి చేశారని.. పార్టీలు మారడం సునీల్ రావుకు అలవాటేనని తేల్చిచెప్పారు. ఆయన వెంట ఎవరూ వెళ్ళడం లేదని.. తనపై అవినీతి ఆరోపణలు చేశారని.. ఏ విచారణకైనా తాను సిద్ధమేనన్నారు. కేంద్ర మంత్రి వెంటే ఉన్నందున ఏ విచారణ అయినా జరిపించుకోవచ్చని సవాల్ విసిరారు. ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం కోసం పార్టీలు మారడం సునీల్ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని స్పష్టం చేశారు. స్వార్థపరుడు అని.. అధికార పార్టీలో ఉండటం కోసం నక్క వినయం నటిస్తూ లేనిపోని చుట్టరికాలు కలుపుకుంటూ పబ్బం గడుపుకుంటాడన్నారు. రక్తపు మరకలతో డబ్బులు సంపాదించిన సునీల్ రావు తనపై కేసులు పెట్టకుండా చూసుకునేందుకే బీజేపీలో చేరారని గంగుల ధ్వజమెత్తారు. ఆ పార్టీ అధికారం లేకపోతే.. ఆ నాయకుడికి పదవి లేకపోతే వెంటనే మరో పార్టీలోకి చేరడం ఖాయమని జోస్యం చెప్పారు. అధికారంలో ఉంటే కమ్యూనిస్టు, ఎంఐఎం పార్టీలో చేరడానికి కూడా సునీల్ రావు సిద్ధమేనని ఎద్దేవా చేశారు. తన అవినీతి, అక్రమాలు బయటపడకుండా కేసులు పెట్టకుండా కాపాడుకునేందుకు బీజేపీని ఒక కవచంగా మార్చుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని.. మరింత బలంగా తీర్చిదిద్దుతామన్నారు. కేసీఆర్ నాయకత్వంపై .. తెలంగాణపై అభిమానం ఉన్న వారెవరూ కూడా బీఆర్ఎస్ ను విడిచిపోరన్నారు. అలా పోయిన వారు కాలగర్భంలో కలిసి పోయారని గుర్తు చేశారు. కేసీఆర్ నాయకత్వంలో ఎంతో మంది నేతలుగా, మంత్రులు,ఎమ్మెల్యేలుగా ఎదిగారని గంగుల గుర్తు చేశారు. ఇలాంటి వాళ్ళను ముందే గుర్తించడం మంచిదయిందని.. త్వరలోనే పార్టీని మరింత బలోపేతం చేసి కార్పొరేషన్ పై గులాబీ జెండాను మరోసారి ఎగురవేస్తామన్నారు. కార్యకర్తలను తీర్చిదిద్దుతామని...వారి మనోభావాలను కాపాడే బాధ్యత తమపై ఉందన్నారు. కన్నతల్లి లాంటి పార్టీని మారినందున ఇక సునీల్ రావును విడిచిపెట్టేది లేదని.. వెంటాడుతామని.. ఆరోపణలు తీస్తామని.. వెనక్కిపోయేదే లేదని కమలాకర్ తేల్చిచెప్పారు.

# అవినీతికి బ్రాండ్ గంగుల



- ప్రతీ సెటిల్‌మెంట్‌లోనూ జోక్యమే
- ప్రతీ టెండర్‌లోనూ కమీషన్
- బాధను దిగమింగి ఐదేళ్ళు పని చేశా
- కరీంనగర్ మేయర్ సునీల్ రావు ధ్వజం

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ అని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ వై. సునీల్ రావు ధ్వజమెత్తారు. గత పదేళ్ళలో నగరంలో జరిగిన ప్రతీ సెటిల్ మెంట్ లోనూ గంగుల కమలాకర్ జోక్యమే ఉందని.. అభివృద్ధి కొరకు చేపట్టిన ప్రతీ టెండర్ లోనూ కమీషన్లు వసూలు చేశారంటూ మండిపడ్డారు. శుక్రవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గంగుల కమలార్ పై సంచలన ఆరోపణలు చేశారు. తెలుగుదేశం పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాడు గంగుల కమలాకర్ పరిస్థితి ఎలా ఉండేది.. ఇప్పుడు ఎలా ఉందో బేరీజు వేసుకోవాలని సునీల్ రావు కోరారు. నగరాన్ని అభివృద్ధి చేసేందుకు వందల కోట్ల నిధులు తీసుకువస్తుంటే వచ్చిన నిధులను ఏ విధంగా తన్నుకుపోవాలన్నదే గంగుల ఆలోచనగా ఆయన విమర్శించారు. ఎమ్మెల్యేగా.. మంత్రిగా ప్రజల అవసరాలను ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మేయర్ గా గడిచిన ఐదేళ్ళు నిరంతరం అభివృద్ధిని కాంక్షిస్తూ పని చేశానని.. ఒకవైపు అడ్డగోలు అవినీతి జరుగుతున్నా కూడా బాధను దిగమింగుకొని పని చేసుకుంటూ పోయానని.. అలాంటి తనపై ఆరోపణలు చేసిన గంగుల కమలాకర్ ను ఇక విడిచిపెట్టేది లేదని సునీల్ రావు తేల్చిచెప్పారు. స్మార్ట్ సిటీ కింద నిధులు మంజూరైనా.. నగరానికి మరే ప్రాజెక్టు వచ్చినా టెండర్లు పెట్టడం.. కమీషన్లు వసూలు చేసుకోవడం మినహా తిరిగి ఆ పనుల గురించి పట్టించుకున్నదే లేదన్నారు. కరీంనగర్ లో జరిగిన ప్రతీ కుంభకోణం వెనుక గంగుల కమలాకర్ హస్తం ఉందని సునీల్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

### పోటీ వద్దని వినోద్‌కు ముందే చెప్పా...

బీఆర్ఎస్ పార్టీలో తనకు సహకరించింది ఒక్క వినోద్ కుమార్ మాత్రమేనని సునీల్ రావు స్పష్టం చేశారు. గంగుల కమలాకర్ మొదటి నుంచి తనకు అడ్డుపడుతూ వచ్చారని అన్నారు. బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తించడం వల్లే ఆయన మీద పోటీ చేస్తే గెలువడం కష్టమని వినోద్ కుమార్ కు ముందే నేరుగా ఇంటికి వెళ్ళి చెప్పానని సునీల్ రావు గుర్తు చేశారు. ఈ విషయాన్ని వినోద్ కుమార్ కూడా సభలో ప్రకటించారని కూడా స్పష్టం చేశారు. 30 సంవత్సరాల రాజకీయ చరిత్ర తనకుందని.. తన కుటుంబం గురించి మాట్లాడే అర్హత గంగులకు లేదన్నారు. 1995లోనే కౌన్సిలర్ గా పోటీ చేశానని.. ఆ సమయంలో రాజకీయాలు కూడా గంగులకు తెలియదని ఎద్దేవా చేశారు. మూడు దశాబ్దాలుగా నగరంలో ప్రజల మధ్య ఉంటున్నానని...ఎవరికి ఏ అవసరం వచ్చినా అండగా ఉంటున్నానని గుర్తు చేశారు.

### బినామీలతో నగరాన్ని దోచుకున్నావు..

బినామీలకు అడ్డుపెట్టుకొని గంగుల కమలాకర్ నగరాన్ని దోచుకున్నారని సునీల్ రావు ఆరోపించారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ గంగుల కమలాకరేనని తేల్చేశారు. ఖాజీపూర్ ఇసుక క్వారీలను బినామీలతో నడిపించలేదా అని సూటిగా నిలదీశారు. ఆర్ అండ్ బీ రోడ్ల మీద రోడ్లు వేసింది నీ బినామీలు కాదా అని ప్రశ్నించారు. చెక్ డ్యాంలు నాణ్యత లేక కూలిపోలేదా.. ఆ కంట్రాక్టర్ గంగుల బినామీలు కాదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. అభివృద్ధిని కాంక్షిస్తూ ఎన్ని అవినీతి అక్రమాలకు పాల్పడ్డా ఓపికతో సహిస్తూ వచ్చానని .. ఇకపై విడిచిపెట్టేది లేదని.. గంగుల వెంటపడి భరతం పడతానంటూ సునీల్ రావు హెచ్చరించారు.

### ఏం పీక్కుంటావో పీక్కో..

తానేదో అక్రమాలకు పాల్పడ్డానని గంగుల కమలాకర్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని సునీల్ రావు అన్నారు. ఏ విచారణ అయినా చేసుకోవచ్చని సవాల్ విసిరారు. నగరంలో జరిగిన ప్రతీ కుంభకోణం వెనుక.. అక్రమం వెనుక గంగుల ప్రమేయం ఉందని స్పష్టం చేశారు. ఎంతసేపు విందులు, టూర్లు, పత్తాలడటం .. తనకు వ్యతిరేకంగా ఉన్నారని తెలిస్తే మందు పార్టీలతో మేనేజ్ చేయడం మినహా గంగుల కమలాకర్ చేసిందేమీ లేదన్నారు. ఎంపీగా బండి సంజయ్ తో కలిసి అభివృద్ధి కోసం నిధులు తీసుకవస్తే ఎవరి వద్ద ఏం తీసుకోవాలనే ఆలోచన తప్ప గంగులకు వేరే ధ్యాస లేదన్నారు. అభివృద్ధి చేస్తున్నారనే బండి సంజయ్ మీద కోపం తప్ప మరేమీ కాదన్నారు. మేయర్ గా తాను ఎన్నిక కాకూడదనే డమ్మీని పెట్టారని.. వినోద్ కుమార్ సహకారం వల్లే తాను మేయర్ అయ్యానని వివరించారు.

### బండి సంజయ్ వల్లే నిధులు..

బండి సంజయ్ సహకారం వల్లే నగరానికి నిధులు వరదలా వచ్చాయని సునీల్ రావు గుర్తు చేశారు. వందల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నా బండి సంజయ్ ఏనాడూ టెండర్ల విషయంలో.. కాంట్రాక్టర్ల విషయంలో.. ఇతర ఏ అంశంలోనూ జోక్యం చేసుకోలేదని.. బండి సంజయ్ కి.. గంగులకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. స్మార్ట్ సిటీ కింద 428 కోట్ల రూపాయలు బండి సంజయ్ తీసుకురావడం వల్లే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని.. అమృత్ కింద 132 కోట్ల రూపాయలు తీసుకురావడం వల్లే ఈ రోజు ప్రతీరోజు నీటి సరఫరాకు నిరంతర నీటి సరఫరాగా మార్చేందుకు పనులు జరుగుతున్నాయన్నారు. గంగులకు ఇక రాజకీయ భవిష్యత్ లేదని.. ఏ ఎన్నికలో పోటీ చేసినా డిపాజిట్ కోల్పోవడం ఖాయమన్నారు. ఏం పీక్కుంటావో పీక్కో అని సవాల్ విసిరారు. చెంచాగాళ్ళను అడ్డం పెట్టుకొని తనను విమర్శిస్తావా అని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా గెలిచినా ప్రభుత్వం రాకపోవడంతో తన కాంట్రాక్టులు ఏమవుతాయోననే భయంతో గంగుల ఇంటికి తాళం పెట్టి పారిపోయాడని ఎద్దేవా చేశారు. తనకు విచారణకు ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తానని సవాల్ విసిరారు. రానున్న ఎన్నికల్లో కార్పొరేషన్ పై బీజేపీ జెండా ఎగురడం ఖాయమని.. కార్యకర్తగా తనవంతు కృషి చేస్తానని సునీల్ రావు కార్యకర్తల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.



# మేయర్ పచ్చి రాజకీయ వ్యభిచారి

- బీఆర్ఎస్ శని వదిలిపోయింది
- ద్రోహం, వెన్నుపోటు, అవినీతికి కేరాఫ్
- బీఆర్ఎస్ నేతల ధ్వజం

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

కరీంనగర్ మేయర్ సునీల్ రావు పచ్చి రాజకీయ వ్యభిచారి అని బీఆర్ఎస్ పార్టీ నేతలు స్పష్టం చేశారు. మేయర్ బీజేపీలో చేరడం ఖాయమని తాము ఐదు నెలల కిందటే చెప్పామని.. ద్రోహం, వెన్నుపోటు, అవినీతికి సునీల్ రావు కేరాఫ్ అడ్రస్ అంటూ ధ్వజమెత్తారు. శుక్రవారం నగర పార్టీ అధ్యక్షుడు చల్లా హరిశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు కార్పొరేటర్లు, పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిశంకర్ మాట్లాడుతూ సునీల్ రావుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిరంతరం అధికారంలో ఉండాలన్నదే సునీల్ రావు తపన అని ఎద్దేవా చేశారు. తనను నమ్మిన మనిషిని వెన్నుపోటు పొడవటం ఆయన నైజమన్నారు. 2020 ఎన్నికల్లో గంగుల కమలాకర్ సహకారంతో బీఆర్ఎస్ అత్యధిక సీట్లు గెలిస్తే దొడ్డిదారిన మేయర్ అయిన చరిత్ర సునీల్ రావుదన్నారు. ఐదేళ్ళు మంచివాడిగా నటించి ఇప్పుడు నమ్మిన వారిని మోసం చేశావంటూ ధ్వజమెత్తారు. అధికార యావతోనే బీజేపీ కండువా కప్పుకున్నారని.. మేయర్ గా వినోద్ కుమార్ అవకాశం ఇస్తే ఐదేళ్ళు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహాయ సహకారాలు అందిచారని హరిశంకర్ గుర్తు చేశారు. ఇప్పు డు తానే కరీంనగర్‌ను అభివృద్ధి చేశానంటూ మాట మార్చడం విడ్డూరంగా ఉందన్నారు. పార్టీ మారడం వ్యక్తిగత నిర్ణయమని.. తాము తప్పుబట్టడం లేదన్నారు. బీజేపీలోకి వెళుతూ ఓటమి ఎరుగని గంగుల కమలాకర్‌పై అనవసర ఆరోపణలు చేసిన సునీల్ రావు నాలుకను కోస్తామంటూ ఆయన హెచ్చరించారు. మేయర్ గా కోట్ల రూపాయలు సంపాదించి అవినీతికి కేరాఫ్‌గా నిలిచావన్నారు.

### పిక్ పాకెట్, సైకిల్ దొంగ మేయర్: రాజేందర్ రావు

కార్పొరేటర్ వి.రాజేందర్ రావు మాట్లాడుతూ మరో మూడు రోజుల్లో పదవీకాలం ముగుస్తుండటంతో అధికార యావతో బీజేపీలో చేరారని ఆరోపించారు. సునీల్ రావు చరిత్ర బయటపడితే ఆయన మొఖం కూడా ఎవరు చూడరన్నారు. పిక్ పాకెట్, సైకిల్ దొంగతనం చేసే బ్యాచ్ సునీల్ రావుదన్నారు. అవినీతిపై సునీల్ రావు మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. గంగుల కమలాకర్ సహకారంతో 40 మంది కార్పొరేటర్లు గెలిస్తే అధిష్టానం నిర్ణయంతో మేయర్ గా ఎన్నుకున్నామని గుర్తు చేశారు. ఎన్ని తప్పులు చేసినా గంగుల ముఖం చూసి ఇంతకాలం మౌనంగా ఉన్నామన్నారు. నమ్మిన వారిని నాశనం పట్టించే ఘనత సునీల్ రావుదన్నారు. మేయర్ ను మించిన అవినీతి పరుడు లోకంలోనే లేడన్నారు. నరరూప రాక్షసుడు మేయర్ అని.. తల్లిపాలు తాగి రొమ్ము రుద్దే రకమని రాజేందర్ రావు ఘాటుగా విమర్శించారు. సునీల్ రావు ఇప్పటికైనా బుద్ధిని మార్చుకోవాలని ఆయన హితవు చెప్పారు.

### ఇంత నీచుడా: గందె మాధవి

గంగుల కమలాకర్ పై బురదజల్లే ప్రయత్నం చేయడం బాధాకరమని గందె మాధవి అన్నారు. ఐదు సంవత్సరాలు ఇలాంటి నీచుడితో ఉన్నామా అని బాధపడుతున్నామ న్నారు. ఇంతకాలం బండి సంజయ్ ని తిట్టి ఇప్పుడు ఆయన పంచన ఎలా చేరారని ఆమె ప్రశ్నించారు. బండి కూడా ఊసరవెల్లి సునీల్ రావును నమ్మవద్దని సూచించారు. గంగుల కమలాకర్ మొఖం చూసి ఇంతకాలం తామంతా సహకరించామన్నారు. రాజకీయ వ్యక్తిగత లబ్ధి కోసం అవాకులు చెవాకులు పేలవద్దన్నారు.

### నలుగురు కూడా వెంట లేరు: మహేష్

మేయర్ సునీల్ రావు నీచమైన చరిత్ర అందరికీ తెలిసిందేనని దిండిగాల మహేష్ అన్నారు. ఆయన పార్టీ మారితే కనీసం నలుగురు కూడా వెంట లేరంటే పరిస్థితి ఏమిటో అందరికీ తెలుసన్నారు. అభివృద్ధి కోసం బండి సంజయ్ ఒక్క రూపాయి కూడా తేలేదని చెప్పిన మేయర్ ఇప్పుడు ఆయన వల్లే అభివృద్ధి అని ఎలా చెబుతున్నారని ప్రశ్నించారు. మూడు రోజుల తర్వాత చెల్లని నాణెంగానే మిగిలిపోతావని స్పష్టం చేశారు. సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, కోఆప్షన్ మెంబర్లు,బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇన్చార్జులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాలిగోటికి కూడా సరిపోవు..

గంగులను తిడితే లీడర్ అవుతానని అనుకుంటే భ్రమ అని హరిశంకర్ స్పష్టం చేశారు. గంగుల కాలిగోటికి కూడా సరిపోవన్నారు. కలెక్షన్ బాయ్స్‌ను పెట్టుకొని కాంట్రాక్టర్, బిల్డర్, రియల్ ఎస్టేట్ ఎవరినీ వదలకుండా దోచుకున్న చరిత్ర మేయర్ దన్నారు. మేయర్ అవినీతిలో ఎవరి భాగస్వామ్యం లేదన్నారు. నిన్నటి వరకు గంగులతో కలిసి తిరిగి ఎలా ఈ రోజు ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడుతావని నిలదీశారు. అవినీతి మచ్చ లేని నాయకుడిని తిట్టే అర్హత ఉందా అని ప్రశ్నించారు. వెంటనే ఆరోపణలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని.. లేకపోతే వెంటాడి వేటాడి అవినీతి చిట్టా బయటపెడతామని స్పష్టం చేశారు. భవిష్యత్ లో బండి సంజయ్ ని కూడా మోసం చేయడం ఖాయమని హెచ్చరించారు.

# ప్రశాంతతతో మానసిక సమస్యలకు చెక్..



- ఒత్తిళ్లతోనే మానసికంగా తీవ్ర ప్రభావం..
- ఇండియన్ సైకియాట్రిక్ సమ్మిట్‌లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

ప్రశాంతతతో మానసిక సమస్యలను రూపుమాపవచ్చని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం హైదరాబాద్ లోని నోవాటెల్ హోటల్‌లో నిర్వహించిన ఇండియన్ సైకియాట్రిక్ సమ్మిట్‌లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అనేక మంది మానసిక సమస్యలతో సమతమవుతున్నారన్నారు. మనిషి మానసిక స్థితిపై ఒత్తిళ్లు తీవ్ర ప్రభావం చూపిస్తాయన్నారు. ఇప్పటి జీవన శైలిలో మానసిక ఒత్తిడి, డిప్రెషన్ వంటి సమస్యలు నిత్యకృత్యంగా మారాయన్నారు. సమాజంలో రోజురోజుకు తీవ్రతరమవుతున్న మానసిక సమస్యలపై ప్రజలకు మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని డాక్టర్ కవ్వంపల్లి అభిప్రాయపడ్డారు. మానసిక ఆరోగ్య రంగంలో కొత్త ఆవిష్కరణలకు, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఈ సమ్మిట్ దోహదపడాలని ఆయన ఆకాంక్షించారు. ఇలాంటి సమ్మిట్‌లు మన సమాజ అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు సైకియాట్రిక్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మానసిక ఆరోగ్యం పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే కవ్వంపల్లి వివరించారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ప్రముఖ వైద్య నిపుణులు, సైకియాట్రిస్ట్‌లు, వైద్య రంగ నిపుణులు పాల్గొన్నారు.

## 'కళ్యాణలక్ష్మి'తో ఆడపడుచులకు అండ

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : నిరుపేద ఆడపడుచులకు రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకం ద్వారా ఆర్థికంగా అండగా నిలుస్తోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్)లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 28 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పథకం చెక్కులను ఆయన పంపిణీ చేశారు. మండల ఉప తహశీల్దార్ బి. రాకేశ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధోని లక్ష్మినారాయణగౌడ్, గోపు మల్లారెడ్డి, బండారు రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గవ్వ రాజేందర్ రెడ్డి, ఎల్లారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, పోలు రమేశ్, రాము, సిరిగినేని కొండల్ రావు, ఇనుకొండ వీరచంద్రారెడ్డి, డాక్టర్ బండారుపల్లి లక్ష్మణ్, తమ్మనవేణి రమేశ్, పోతుగంటి శ్రీనివాస్,ఆసిక్ పాషా,కాసర్ల సమ్మయ్య, పొన్నాల చిరంజీవి, గోదారి రాజమల్లు, వరాల అనిల్, తాళ్లపల్లి శ్రీనివాస్, బూత్కూరి శ్రీనివాస్, రాచపల్లి దుర్గాప్రసాద్ తోపాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# నిరుపేద పట్టభద్రులకు సంక్షేమ నిధి

- పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : కరీంనగర్ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే నిరుపేద ఉపాధ్యాయుల కోసం సంక్షేమానికి నిధి ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి తోడు పడతానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. శనివారం కరీంనగర్ పట్టణంలో పలువురి పట్టభద్రులను కలిసి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పలువురి పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు వీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ ను అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యారంగం నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. తాను గెలిస్తే ఒక ప్రైవేటు టీచర్ గెలిచినట్టేనని తెలిపారు.. ప్రైవేటు విద్యాసంస్థల సంక్షేమానికి వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని.. ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత తో పాటు, హెల్త్ కార్డుల మంజూరికి కృషి చేస్తానని నివెల్లడించారు... ప్రైవేటు పాఠశాలల అనుమతుల మంజూరు సమయంలో ఉన్న నిబంధనలను సరళీకృతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

ప్రైవేటు జూనియర్ డిగ్రీ పిజి కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు, విద్యార్థులకు స్కాలర్షిప్‌లు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## మైనార్టీ గురుకులం వరం..

- ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : నైపుణ్యంతో కూడిన విద్యతో పాటు నాణ్యమైన భోజనంతో పాటు, వసతుల వల్ల గురుకులాల్లో ప్రవేశాలకు పోటీ నెలకొంది. సాధారణంగా ప్రవేశ పరీక్ష ఆధారంగా సీట్లు నిర్వహిస్తారు. కాగా మైనార్టీ గురుకులాల్లో పరీక్ష నిర్వహించకుండానే నేరుగా ప్రవేశాలు కల్పించనున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి మైనార్టీ గురుకుల పాఠశాల, ఇంటర్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఐదో తరగతిలో నూతన ప్రవేశాలతో పాటు 6, 7, 8 తరగతుల్లో మిగిలిన సీట్లు భర్తీకి దరఖాస్తు చేసుకోవచ్చు. జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసి, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసితో పాటు పలు వృత్తివిద్యా కోర్సుల్లో సీట్లు భర్తీ చేయనున్నారు. ఎలాంటి రుసుములు లేకుండా ఆన్లైన్ లో (tmreistelangana. cgg.gov.in) ఆఫ్ లైన్లో ఆయా పాఠశాలలు లేదా కళాశాలల ప్రిన్సిపాళ్ల వద్ద ఫిబ్రవరి 15వ తేదీ వరకు దరఖాస్తు సమర్పించవచ్చు.

**రిజర్వేషన్ల వారీగా సీట్ల కేటాయింపు..**

ఉమ్మడి జిల్లాలో మొత్తం 24 మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళా శాలలు ఉన్నాయి. ఐదో తరగతిలో మైనార్టీ విద్యార్థులకు 10, ఎస్టీలకు 3, ఓసీలకు చొప్పున, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మైనార్టీలకు 30, బీసీలకు ఎస్సీలకు 2, ఎస్టీలకు 2 ఓసీలకు ఒక సీటు చొప్పున కేటాయిస్తారు. ఇంటర్లో ఎంపీసి, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ, వొకేషనల్ కోర్సుల్లో ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు.

**ఎంపిక విధానం..**

ఐదో తరగతితో పాటు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 75 శాతం సీట్లు మైనార్టీలకు, 25శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ కేటగిరీలకు కేటాయిస్తారు. మైనార్టీ కోటాలో మొదట దరఖాస్తు చేసిన వారికి మొదటి ప్రాధాన్యతా క్రమంలో, మిగిలిన కేటగిరీలకు డ్రా పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేస్తారు. 6, 7, 8 తరగతుల్లో ఖాళీ సీట్లను మైనార్టీ విద్యార్థులతో మాత్రమే భర్తీ చేస్తారు.

**సద్వినియోగం చేసుకోవాలి..**



ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను 60 విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. మైనార్టీలతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ప్రోత్సహించేందుకు అవకాశం కల్పిస్తోంది. ఇక్కడ మెరుగైన బోధనతో పాటు అన్ని రకాల వసతులు అందుబాటులో ఉన్నాయి. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుంది. పలు అంశాల్లో విద్యార్థులు పట్టు సాధించేందుకు ప్రత్యేక తరగతులు ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఇది వరం.

**కె.సురేశ్, మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలల ప్రాంతీయ సమన్వయ అధికారి**

## 29వ తేదీ నుంచి శైశిర నవరాత్రులు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : మాఘ మాసం సందర్భంగా కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 6 వరకు శైశిర నవరాత్రులు ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతాయని ఆలయ ఫౌండర్



చైర్మన్ వంగళ లక్ష్మణ్ తెలిపారు. ఈ నవరాత్రుల్లో భాగంగా తొలిరోజు ఉదయం 6 గంటలకు అమ్మ వారికి సంపూర్ణ అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, మహాహారతి, ధ్వజారోహణ కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు. 30న ఉదయం గోపూజ, పుణ్యాహవచనం, కలశ స్థాపన, 1వ తేదీన డుండి చతుర్థి పురస్కరించుకుని శ్రీ లక్ష్మీగణపతి స్వామి వారికి విశేష అభిషేకం, పూజలు జరుగుతాయని, 3వ తేదీ వసంత పంచమి సందర్భంగా ఆమ్మవారు సరస్వతి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారని ఆయన పేర్కొన్నారు. 4వ తేదీ రథసప్తమి పూజలు, 6వ తేదిన సామూహిక చండీహోమం జరుగుతుందని భక్తులు ఈ నవరాత్రుల పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## 150 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జీ జోన్ చైర్ పర్సన్ లయన్ చింతల కిషన్ పటేల్, కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ లయన్ పురుమల్ల శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో శనివారం రేకుర్తి కంటి ఆసుపత్రి లో మనకొండూర్ మండలం మద్దిగుంట గ్రామానికి చెందిన బుర్ర బుచ్చమ్మ, శంకరపట్నం మండలం ముత్తారం గ్రామానికి చెందిన అంబాల రామయ్య చిగురు మామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన మామిడి లక్ష్మికి రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండా వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేశ్, ట్రస్ట్ మెంబర్ ఇంజనీర్ కోల అన్నారెడ్డి సహకారంతో శనివారం వరకు 150 ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. అలాగే పండ్లు బ్రెడ్ అందించారు. శనివారం కంటి శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయించారు. ఈ కార్యక్రమంలో అల్కాపురి లయన్స్ క్లబ్ అధ్యక్షులు కాంతల రాజి రెడ్డి క్లబ్ సెక్రటరీ కాటం వెంకటరమణారెడ్డి, ఆస్పత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్ పెంట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ కులాల జాబితాను వర్గీకరించాలి..



- కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేయండి
- త్వరలో బిసిల గణనను చేపట్టండి
- బిసిల రౌండ్‌టేబుల్ సమావేశంలో వకుళాభరణం కృష్ణమోహన్ రావు డిమాండ్

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : జస్టిస్ రోహిణీ కమిషన్ నివేదిక మేరకు కేంద్ర ఓబీసీ కులాల జాబితాను కులాలవారీగా వర్గీకరించాలని, కులగణనలో బీసీ జనాభా గణనను చేపట్టాలని, బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ దళ్ ఆధ్వర్యంలో జరిగిన మేధావుల సామాజిక వేత్తల, కులసంఘాల, విద్యార్థి, యువజన, మహిళా సంఘాల ప్రతినిధుల రౌండ్‌టేబుల్ సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని ఏకగ్రీవంగా డిమాండ్ చేసింది. చిరకాలంగా ఈ డిమాండ్ల సాధనకు బీసీలు వివిధ రూపాల్లో ఉద్యమాలు చేస్తున్నప్పటికీ కేంద్రప్రభుత్వం పెడచెవిన పెట్టడంపై సమావేశంలో వక్తలు నిరసన వ్యక్తం చేశారు. శనివారం జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్, సామాజిక న్యాయవేదిక జాతీయ సమన్వయకర్త డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడారు. కేంద్ర ఓబిసి కులాల జాబితాను గ్రూపులుగా వర్గీకరించి రిజర్వేషన్లను అమలు చేయాలని జస్టిస్ రోహిణీ కమిషన్ జూలై 31,2023 లో నివేదిక సమర్పించినా కేంద్రప్రభుత్వం ఇప్పటి వరకు అమలులోకి తీసుకురాకపోవడం దారుణమని పేర్కొన్నారు. దేశంలోని 3500 బిసి కులాలలో, ఇప్పటికీ 1000 కులాలు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో కనీస ప్రాతినిధ్యం లేదని నివేదించినా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం ఏమిటని ప్రశ్నించారు. జనాభా గణనలో బిసి కులగణనను చేపడతామని గతంలో అప్పటి హోమ్ మంత్రి రాజనాథ్ సింగ్ స్పష్టంగా హామీ ఇచ్చినప్పటికీ, ఆ నిర్ణయాన్ని కేంద్రప్రభుత్వం ఎందుచేత వెనక్కి తీసుకున్నదో స్పష్టం చేయాలని ఆయన కోరారు. జాతీయ బిసి దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి మాట్లాడుతూ కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటుకు ఈ వర్గాలు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నా కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని మండిపడ్డారు. బిసి పొలిటికల్ ఫ్రంట్ అధ్యక్షుడు ఆచార్య కె.మురళీమనోహర్ మాట్లాడుతూ నిధుల కేటాయింపుతో సంబంధం లేని అంశాలను కూడా కేంద్రప్రభుత్వం పరిష్కరించడానికి ముందుకు రాకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. బిసి ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడు దేవళ్ల సమ్మయ్య మాట్లాడుతూ రిజర్వేషన్ల ఉనికిని ప్రశ్నార్థకం చేస్తున్నదని విమర్శించారు.

జాతీయ సంచారకులాల సంఘం అధ్యక్షుడు నరహరి, ఆచార్య భాస్కర్, ఆచార్య వెంకటరమణ, ఆచార్య కవిలత, ఆచార్య బాగయ్య, ఆచార్య రవిచంద్ర, ఆచార్య నవీన్‌యాదవ్, డాక్టర్ గణపతి, హైకోర్ట్ న్యాయవాదులు ఓంప్రకాష్ యాదవ్, సారిక, వివిధ కుల, ప్రజా, విద్యార్థి, యువజన, మహిళా సంఘాల ప్రతినిధులు సాయిపటేల్, డాక్టర్ దత్తాత్రేయ, డాక్టర్ కిరణ్, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ కావ్య, హేమలత, డి.లక్ష్మి, సంగీత, డాక్టర్ వర్కాల వసుమతి, కె.రఘుపతి, ఎన్.శ్రీనివాస్, రమణయాదవ్, వి.బి.రమణ, సాయియాదవ్, మహేష్‌గౌడ్, బోయిని రాజేశ్, బొద్దం చరణ్, దుంద్ర శ్రీయాన్, ముచ్చర్ల దీపిక, తదితరులు ప్రసంగించారు. కార్యక్రమ సమన్వయ కర్తగా జాతీయ బిసి దళ్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి సందీప్ వ్యవహరించారు.



# ఆర్టీసీని నిర్వీర్యం చేస్తే ఊరుకోం

- సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి
- కరీంనగర్ టూ డిపోను జేబీఎం సంస్థకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ ధర్నా



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీని నిర్వీర్యం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నస్తుందని అలా చేస్తే సిపిఐ చూస్తూ ఊరుకోదని ఆ పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ పేరుతో కరీంనగర్ టు డిపోను జేబీఎం సంస్థకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం కరీంనగర్ టూ డిపో ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ ఆర్టీసీని నిర్వీర్యం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని మండిపడ్డారు. డిపోలను మెగా, జేబీఎంకు అప్పగించిందని, వాటిని వెనక్కి తీసుకొని ఆర్టీసీ సంస్థ పరిధిలోనే ఉంచాలని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కిన్నెర మల్లవ్వ, న్యాలపట్ల రాజు, పిట్టల సమ్మయ్య, భామండ్ల పెల్లి యుగేందర్, కంది రవీందర్ రెడ్డి, బోనగిరి మహేందర్, మచ్చ రమేశ్, నాయకులు చెంచల మురళి, ఓర్సు కొమురయ్య, సత్యనారాయణ, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి , కాల్వ శ్రీనివాస్, హేమంత్ కుమార్, కేతవ్వ, శారద పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ అప్పగింత



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : కరీంనగర్లోని ఖార్కానగడ్డకు చెందిన సయ్యద్ సలీక్ అలీద్ వృత్తిలో భాగంగా కరీంనగర్ మంచిర్యాల పరిసర ప్రాంతంలో పని ముగించుకుని బైక్ పై ఇంటికి వెళ్లే క్రమంలో చాయ్ హోటల్ లో తన మొబైల్ మిస్ అయింది. మర్చి పోయి ఇంటికి వెళ్లి ఎంతా వెతికిన దొరకలేదు. దీంతో అక్కడే ఉన్న గాలిపెల్లి కుమార్ చాయ్ తాగుతూ పక్కన ఉన్న మొబైల్ తీసుకొని దగ్గరు పెట్టుకున్నాడు. సలీక్ అలీద్ కాల్ చేయగానే వెంటనే ఫోన్ లిఫ్ట్ చేసి మాట్లాడారు. హోటల్ వద్దకు వెళ్లగా కుమార్ మొబైల్ తిరిగి అతనికి అందించి మానవత్వం చాటుకున్నారు.

## ఆగ్రహం గన్‌మెన్ పై .. ట్రోలింగ్ కలెక్టర్ పై..

- కేంద్ర మంత్రి పర్యటనలో అపశృతి...
- పొంగులేటి వ్యాఖ్యలపై దుమారం...

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)
కరీంనగర్ లో గురువారం జరిగిన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ ఖట్టర్ పర్యటనలో చోటు చేసుకున్న చిన్న వివాదం పెను దుమారానికి దారి తీసింది. జరిగిన సంఘటన ఒక విధంగా... మరోవిధంగా సోషల్ మీడియాలో ప్రచారం జరగడం కలకలానికి దారి తీసింది. కరీంనగర్‌లో వివిధ అభివృద్ధి పనులను కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ప్రారంభించారు. ఇందులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. హౌసింగ్ బోర్డుకాలనీలో 24/7 నీటి సరఫరాను ప్రారంభిస్తున్న క్రమంలో గన్ మెన్ ఒకరు పదేపదే మంత్రి పొంగులేటికి అడ్డుగా రావడం.. చేయి తగిలించడంతో ఆయన తీవ్ర అసహనానికి గురయ్యారు. వాటిజ్ దిస్.. కామన్ సెన్స్ లేదా ? అంటూ ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ గన్‌మెన్ చేయి మంత్రికి తాకడం వల్లే ఈ ఘటన చోటు చేసుకున్నది. ఇదేం పద్ధతి అంటూ సీరియస్ అయ్యారు. సీపీ ఎక్కడా, ఏసీపీ ఎక్కడా అంటూ ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర మంత్రుల పర్యటనలో బందోబస్తు ఏర్పాట్లపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే మంత్రి పొంగులేటి పక్కన కలెక్టర్ పమేలా సత్పతి కలిసి నడుస్తుండటంతో ఆయన మాట్లాడుతున్న మాటలన్నీ కలెక్టర్ ను ఉద్దేశించినవేనన్నట్టుగా సోషల్ మీడియాలో వైరల్ అయింది. తర్వాత ఈ విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ తన గన్‌మెన్‌తో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సారీ చెప్పించారు. దీంతో మంత్రి శాంతించారు. అయితే వివాదం మాత్రం మరో విధంగా జరుగుతుండటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.









# సామాన్యుడి ఆయుధం ఓటుహక్కు

- అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :ప్రజాస్వామ్య దేశంలో సామాన్య పౌరుడి అసామాన్య ఆయుధం ఓటుహక్కు అని.. ఎన్నికల వేళ ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్ పేర్కొన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుంచి భగత్ సింగ్ బొమ్మ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.

ఓటును మించి ఏది లేదు- నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో ర్యాలీ తీశారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఓటర్లను ఉద్దేశించి ప్రసంగించిన వీడియో సందేశం వినిపించారు. తర్వాత ఉత్తమ సేవలు అందించిన ఏఈఆర్ఓలు, ఈఆర్ఓలు, టెక్నికల్ మేనేజర్లు, బీఎల్వోలకు జిల్లా ఉన్నతాధికారులు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. యువ ఓటర్లకు గుర్తింపు కార్డులు అందించారు. పలువురు సీనియర్ సిటిజన్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.నవీన్ కుమార్, శ్రీనివాస్, కనుకయ్య, ఎస్.సంపత్, ఈడీఎం శ్రీనివాస్ రెడ్డికి, బీఎల్వో లు కె.స్వరూపారాణి, ఎస్.రాధ, టి. పద్మ, టి. శ్రీదేవి, కమలాకర్ కు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. వివిధ మండల స్థాయి ఉపన్యాస, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన పలు పాఠశాలల విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం కళాకారులు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ పాటలు పాడారు.

అంతకుముందు ర్యాలీని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, ఇతర అధికారులతో కలిసి ప్రఫుల్ దేశాయ్ ప్రారంభించగా కరీంనగర్ క్రీడా పాఠశాల విద్యార్థులు, స్కౌట్, గైడ్స్ విద్యార్థులు, కలెక్టరేట్, రెవెన్యూ సిబ్బంది ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు. ఇన్ చార్జి డీఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో మహేశ్వర్, డీడబ్ల్యుఓ సబిత, డీఆర్డీఓ శ్రీధర్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, డీవైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూపరాణి, సీఐ కోటేశ్వర్ రావు, మెప్మా పీడీ వేణు మాధవరెడ్డి పాల్గొన్నారు.

## ఓట్ల కోసం పథకాల పేరుతో కాంగ్రెస్ డ్రామా



చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్ : మరోసారి ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ ఈ నాలుగు సంక్షేమ పథకాలు ప్రజల ముందుకు తీసుకువచ్చారని బీఎస్పీ మండల అధ్యక్షుడు బీఎస్పీ మండల అధ్యక్షుడు చిట్టెల సతీశ్ కుమార్ ధ్వజమెత్తారు.. ఒక్కొక్క గ్రామంలో 500 పైగా ఇండ్లకు లబ్ధిదారులు దరఖాస్తులు పెట్టుకుంటే ఒక్క గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఇల్లు 20 నుంచి 30 ఇండ్ల వరకు మంజూరు ఉన్నాయని మండిపడ్డారు. మరి మిగతా వారికి ఏ విధంగా న్యాయం చేస్తారో కాంగ్రెస్ నాయకులు చెప్పాలని ప్రశ్నించారు. గ్రామసభల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులు, రేషన్ కార్డులు జారీ ఫైనల్ లిస్టు ప్రకటించినట్లు మరి ఇందిరమ్మ ఇండ్లను ఎందుకు గ్రామ సభల్లో జాబితాను ఎందుకు ప్రకటించడం లేదన్నారు. రేషన్ కార్డులు బీసీ కుల గణన ఆధారంగా లిస్టు ఫైనల్ చేశామన్నారు. కానీ 20% కూడా లబ్ధిదారులు పేర్లు లేవన్నారు.

## పేదల పక్షాన నిలుస్తాం..

- సిపిఎం జిల్లా కార్యదర్శి వాసు దేవ రెడ్డి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : పేద ప్రజలు, బడుగు బలహీన వర్గాల పక్షాన ఉంటామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి అన్నారు. దోపిడీకి, పీడనకు వ్యతిరేకంగా అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమిస్తామని పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సీపీఎం ) రాష్ట్ర నాలుగో మహాసభల ప్రారంభ సూచికగా జిల్లా పార్టీ కార్యాలయం ముకుంద లాల్ మిశ్రా భవన్ ఎదురుగా పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి అనంతరం వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల కాలంలో పార్టీ నిర్వహించిన ఆందోళన, పోరాటాలు సాధించిన విజయాలను సమీక్షించుకొని ఉద్యమ కార్యాచరణ రూపొందించుకుంటామన్నారు. సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుండి 28 వరకు మహాసభలు జరుగుతాయన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, గిట్ల ముకుంద రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎడ్ల రమేష్, జి రాజేశం,డి. నరేష్ పటేల్, కోనేటి నాగరాణి నాయకులు తిప్పారపు సురేష్, జీ తిరుపతి, గజ్జల శ్రీకాంత్,వినయ్, ఇసాక్,రోహిత్, తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ అభివృద్దే ధ్యేయం

- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : కరీంనగర్ అభివృద్ధే ప్రధాన ధ్యేయమని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు. పట్టణంలోని 16 వ డివిజన్లో నూతనంగా నర్మించిన మున్నూరు కాపు సంక్షేమ సంఘం భవనాన్ని, అదే డివిజన్ లో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 18 వ డివిజన్లోని కాళోజి నగర్ స్వాగత తోరాణాన్ని ప్రారంభించారు, 19 వ డివిజన్ రేకుర్తిలో గల ఇందిరమ్మ కాలని నుండి లక్ష్మినర్సింహా స్వామి గుట్టపైకి వెల్లు ఘాట్ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందలాది కోట్ల రూపాయలతో బీఆర్ఎస్ హయాంలో కరీంనగర్ పట్టణాన్ని అన్నిరంగాల్లో తీర్చిదిద్దామని, అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. చల్లా హరిశంకర్, బోనాల శ్రీకాంత్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అధికారులకు మెమోలు జారీ

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :కంద్ర మంత్రి పర్యటనలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కారణంగా పలువురు జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మెమోలు జారీ చేస్తూ సంజాయిషీ కోరారు. శుక్రవారం కరీంనగర్లో కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ పర్యటించిన సందర్భంలో అధికారుల సమన్వయ లోపం కారణంగా ఇబ్బందులు తలెత్తాయి. పర్యటనకు విధులు కేటాయించిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (టౌన్), ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, డిస్ట్రిక్ యూత్, స్పోర్ట్స్ ఆఫీసర్, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా విద్యాధికారి, డిఆర్డిఓలకు మెమోలు జారీ చేశారు.

## నేడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి పర్యటన

కరీంనగర్ జిల్లాలో ఆదివారం జిల్లా ఇన్ఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటించనున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాంలో మంత్రి పాల్గొంటారు. కొత్తగా 26 నుంచి ప్రారంభించనున్న పథకాలను మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుంది.

# ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకుందాం

- ఎన్నికలయ్యేదాకా కష్టపడండి
- పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్ల ఇండ్లకు వెళ్లండి
- కాంగ్రెస్ మోసాలను ఎండగట్టండి
- బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో శరవేగంగా దేశాభివృద్ధి జరుగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మోదీ పాలనలోనే పట్టభద్రులు, ఉపాధ్యాయులుసహా అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యమని చెప్పారు. రోజ్ గార్ మేళా పేరుతో ఇచ్చిన హామీ మేరకు ఎక్కడా అవినీతి ఆరోపణలకు తావులేకుండా 9 లక్షల 25 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. ఈరోజు కరీంనగర్ లోని శుభమంగళ గార్డెన్స్ లో కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో నూతనంగా నియమించిన బీజేపీ మండలాధ్యక్షులు, ఆఫీస్ బేరర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్క కొమరయ్య, గోదావరి అంజి రెడ్డితోపాటు కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్ డి.శంకర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్క కొమరయ్య, గోదావరి అంజిరెడ్డిను సమావేశానికి హాజరైన నేతలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పరిచయం చేశారు. ఈసారి ఎలాగైనా రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకునే దిశగా పనిచేయాలని కోరారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ ప్రచారం చేసి టీచర్, గ్రాడ్యూయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగాలని కోరారు. దీంతోపాటు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పేరుతో చేసిన మోసాలను వివరించాలన్నారు.



ముఖ్యంగా నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాల భర్తీ, పీఆర్సీ పెంపు, 317 జీవో సవరణ, డీఏ బకాయిల చెల్లింపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆ హామీలను తుంగలో తొక్కిన అంశాన్ని విస్తృత ప్రచారం చేయాలని కోరారు.

## ప్రజలను పక్కదారి పట్టిస్తున్న కేంద్ర మంత్రి

- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : జెండాలను పక్కకు పెడుదాం అభివృద్ధి జెండా పడుదాం అన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, కరీంనగర్ నగర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరోపించారు. శనివారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి బిజెపి, బిఆర్ఎస్ పార్టీలపై ఫైర్ అయ్యారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో శుక్రవారం నిర్వహించిన అభివృద్ధి సభలో జెండాలను పక్కనపెట్టి అభివృద్ధి ఏజెండాగా పనిచేస్తామని చెప్పిన సంజయ్, బిజెపి ఎన్నికల ప్రచార సభ మాదిరిగా నగరంలో ఫ్లెక్సీలు కట్టి, హోర్డింగులతో నింపడమే నిదర్శనమన్నారు. గుండటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి,నర్సి రెడ్డి, తమ్మిడి ఎజ్రా, కుర్ర పోచయ్య, కీర్తి కుమార్,కొట్టె ప్రభాకర్,అజయ్ పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పరిశీలన

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : ఆదివారం నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి శనివారం పరిశీలించారు. ఈ వేడుకలకు హాజరుకానున్న ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజల కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విఐపి, ప్రజా ప్రతినిధులు, మీడియా సిట్టింగ్ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. జాతీయ జెండా ఆవిష్కరణ, గౌరవ వందనం, పరేడ్, ప్రోటోకాల్, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందరికీ తాగునీటి వసతి కల్పించాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల స్టాళ్ళ ఏర్పాటు కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ చుట్టూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని కమిషనర్ అభిషేక్ మహంతి పోలీసు అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పోలీస్, మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.




క్యాష్ లెస్
సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
TELANGANA STATE
PROHIBITION & EXCISE
Duty
Honour
Temperance
ఆరోగ్య
సహాయత
Excise
ఉద్యోగులకు, రిటైర్డ్
మరియు డిపెండెంట్ వారికి
నగదు రహిత వైద్య సేవలు
Cashless
/ Reimbursement
Super Speciality Hospital Services
సివిల్ హాస్పిటల్ ప్రక్కన
కరీంనగర్
Helpline :
9985 104 108
FORTUNE
MEDCARE HOSPITAL
Ray of HOPE
www.fortunemedcarehospitals.com